# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.26/2023 తేది.17-10-2023

**డియర్ కామ్రేడ్స్,**

జాయింట్ ఫోరం ఆఫ్ నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్స్ / అసోసియేషన్స్‌ల ఆన్‌లైన్ సమావేశము తేది.07-10-2023న కా॥ సి.సింగ్ జి.ఎస్. ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. గారి అధ్యక్షతన జరిగింది. దానిలో 8 యూనియన్‌ల ప్రతినిధులు హాజరైనారు. ముఖ్యంగా వేజ్ రివిజన్ పై చర్చించారు. దేశంలోని అన్ని ప్రాంతాలవారికి వేజ్ రివిజన్ పై చేపట్టిన, చేయబోయే కార్యక్రమాన్ని వివరించాలని నిర్ణయించారు. **దానికి గాను ప్రతి సర్కిల్ లో జిల్లా స్థాయిలో జిల్లా కార్యదర్శులు అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున తేది.02-11-2023న సమావేశాలునిర్వహించాలనినిర్ణయించారు. అదే విధంగా తేది. 28-11-2023న ప్లే కార్డ్స్ పట్టుకొని మానవ హారాలు చేయాలని నిర్ణయించారు.** కావున జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి జాయింట్ ఫోరమ్ ఇచ్చినపిలుపును అందరితో కలుపుకొని నిర్వహించాలని విజ్ఞప్తి దానితరువాత తదుపరికార్యక్రమము నిర్ణయిస్తారు. దాని ఉద్దేశ్యం ఇటు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజిమెంట్ మరియుకేంద్ర ప్రభుత్వము పైఒత్తిడి పెంచటాలన్నది ముఖ్యం. ఏది ఏమైనా 3వ వేజ్ రిజివిజన్‌ను సాధించాలన్నది కృతనిశ్చయంతో గుర్తించాలి.

తేది. 12-10-2023 న మన జి.ఎస్. మరియుకా॥ మహబీర్‌సింగ్ (కార్యదర్శి సి.హెచ్.క్యూ) గార్లు సి.ఎం.డి. గారిని కలిసి వేజ్ రివిజన్ మరియు స్టాగ్నేషన్‌లపైచర్చ జరిపినారు. దానికి సి.ఎం.డి. గారు స్పందిస్తూ **ఈ రెండుసమస్యలు తన దృష్టిలో యున్నావని వాటి తీవ్రత ఎంతోతనకు తెలుసునని చెప్పుతు మంత్రి గారిని కలిసి పరిష్కరించటానికి ప్రయత్నిస్తాననిచెప్పారు.** చాలా రోజుల తర్వాత సి.ఎం.డి. గారి నుండి ఒక మంచిమాట విన్నాము. కావున వేచిచూడాలి.

2. తేది. 01-10-2023 నుండి 10%పెరిగిన ఐ.డి.ఎ.పై కార్పోరేట్ ఆఫీసు పచ్చ జెండాను ఊపింది. ఆర్డర్లు కూడా వచ్చినవి.

3. రూల్-8 / రూల్-9 లపై రాష్ట్రాలలోని అధికారులు వ్యవహరిస్తున్న వైఖరిని మన నాయకులు సంబంధిత అధికారులతో తేది. 12-10-2023న చర్చించగా తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేశారు. ఇది మంచి పరిణామము

4. తేది. 09-10-2023న హైదరాబాద్ జిల్లా 4వ వార్షికసమావేశాము కా॥ పరంజ్యోతిగారి అధ్యక్షతన అస్మాన్ మహల్ ఆడిటోరియంలో ఘనం జరిగినది. ఈ సమావేశాలకు కా॥ సి. సింగ్ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎఫ్.టి.ఇ.బి.ఎస్.ఎన్.ఎల్. గారు ముఖ్యఅతిధిగా హాజరైనారు. మొదట జెండావందన కార్యక్రమము జరిగింది. జాతీయ జెండాను కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షులు ఎగుర వేయగా ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ సి. సింగ్ గారు ఎగుర వేశారు. ఆ సందర్భముగా మాట్లాడుతూ ఎర్ర జెండావిశిష్టతను తెలియజేశారు. సభ ప్రారంభములో ఈ మధ్య కాలంలోమరణించినవారికి సంతాపాన్ని తెలియజేశారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గారు హైదరాబాద్ జిల్లా నిర్మాణ సమస్యలు తెలియజేస్తూ, వార్షిక నివేదిక మరియు జమా ఖర్చుల నివేదకసభ ఆమోదానికి ఉంచారు. సభ దానిని ఆమోదించినది. తరువాతముఖ్య అతిధులకు దండ, శాలువలతో సత్కరించారు. ఆ తరువాత ఒకరిద్దరు మాట్లాడుతూ టెలిఫోన్ భవన్‌లో స్టాఫ్ తక్కువగా యున్నారని తెలియజేశారు. ఆ తరువాత కా॥సి. సింగ్ గారు మూడవ వేజ్ రివిజన్‌పై వున్న పరిస్థితి, కొత్త ప్రమోషన్ పాలసీ, ఆన్‌లైన్ అటెండెన్స్, కారుణ్య నియామకాలు, పరీక్షలపై సవివరముగా మాట్లాడుతూ హైదరాబాద్‌కు దేశంలో ప్రత్యేక స్థానం వున్నదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని చెప్పారు. సర్కిల్ కార్యదర్శి గారు మాట్లాడుతూ, కా॥ సి. సింగ్ గారు చెప్పిన విషయాలను తెలుగులో వివరించారు. 3వ వేజ్ రివిజన్‌పై నిరుత్సాహ పడవద్దని, దైర్యంగా అందరిని కలుపుకొని సాధించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతూ మనలో మనం విరుద్ధాలకు పోకుండా ఎన్.ఎఫ్.టి.ఇ.ని హైదరాబాద్‌లో బలోపేతం చేయడానికి అందరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. భోజన విరామం తర్వాత ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో కా॥ కృష్ణం రాజు గారు అధ్యక్షులుగా, కా॥ వి.కె. ముత్తుగారు జిల్లా కార్యదర్శిగా, కా॥ జె. లక్ష్మయ్య గారు కోశాధికారులుగా ఎన్నికైనారు. కా॥ వి.కె. ముత్తు గారి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

5. తేది. 10-10-2023న సర్కిల్ ఆఫీస్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ హనుమంతరావు గారి అధ్యక్షతన సుందరంగా తీర్చి దిద్దిన హాలు (9వ అంతస్తు) లో జరిగింది. కా॥ సి. సింగ్ జి.ఎస్. గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సర్కిల్ కార్యదర్శితో పాటు కా॥ జి. కృష్ణారెడ్డి, ఎ.సి.ఎస్. గారు కూడా పాల్గొన్నారు. కా॥ గీత జిల్లా కార్యదర్శి గారు ఒక నూతన వరవడితో సమావేశం జరిపారు. వారికి ధన్యవాదములు. అదేమనగా, ఈ సమావేశములో పెద్దపెద్ద ప్రసంగాలు లేవు. వచ్చిన వారందరినీ ఎన్.ఎఫ్.టి.ఇ. కండువాతో జి.ఎస్. చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా జి.ఎస్., సి.ఎస్. ప్రసంగానికి ముందు సభ్యులతో వారికున్న సమస్యలపై అనుమానాలు జి.ఎస్., సి.ఎస్.ల ద్వారా సమాచారాన్ని అందరికి తెలియజేయుట ఈ సమావేశము యొక్క ప్రత్యేకత. నాయకులు ఓపికగా గంటన్నర పైగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాటిలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్, స్టాగ్నేషన్, కొత్త ప్రమోషన్ పాలసీ, డి.ఒ.టి.లో రిక్రూట్ అయ్యి బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారి సమస్యలు, ఆన్‌లైన్ అటెండెన్స్‌లోని ఇబ్బందులు, ఎల్.డి.సి. టి.ఎ. ప్రమోషన్లు, జె.ఇ., టి.టి. పరీక్షలు నిర్వహించుట, కారుణ్య నియామకాలు మొదలగునవి కలవు. ఈ సమావేశాన్ని హుందాగా నడిపించిన కార్మికులందరికీ విప్లవాభివందనములు. కా॥ హనుమంత రావు గారి వందన సమర్పణతో ఈ సమావేశం ముగిసింది. భోజన విరామ సమయంలో కా॥ ధనుంజయ రావు డి.ఎస్. సంగారెడ్డి, కా॥ గీత డి.ఎస్. సర్కిల్ ఆఫీస్ గార్లు సభ్యుల సమస్యలపై జి.ఎస్. గారికి మెమోరాండం సమర్పించారు.

6. వి.ఆర్.ఎస్. తర్వాత యూనియన్లకు వచ్చే సబ్‌స్క్రిప్షన్ తగ్గింది. జిల్లా, సర్కిల్, ఆల్ ఇండియాలలో ఆర్థిక ఇబ్బందులు వున్నాయి. దానిని పరిగణలోనికి తీసుకొని ఆగస్టు 2022 లో మన కేంద్ర యూనియన్ వార్షిక సమావేశములో ఈ విషయాన్ని దీర్ఘంగా ఆలోచించి, చర్చించి ఇప్పుడున్న రూ. 44/-లు ప్రతి సభ్యుడు ప్రతి నెల ఇవ్వాల్సింది, ఇప్పటి నుండి రూ. 65/-లుగా రికవరీ చేస్తారు. దీనిని ఈ విధంగా విభజిస్తారు.

**1) జిల్లా - రూ. 20/-లు, 2) సర్కిల్ - రూ. 25/-లు, 3) సి.హెచ్.క్యూ - రూ. 20/-లు,(ఇది ఇతరులకన్నా తక్కువే).**
దీనిపైకార్పోరేట్ ఆఫీస్ తేది. 12-10-2023న ఆర్డర్లు ఇచ్చింది.

7. తేది. 27-08-2023న జరిగిన జె.టి.ఓ. (టి) పరీక్ష ఫలితాలు వచ్చినవి. దానిలో మన రాష్ట్రం నుండి 12 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. (ఓ.సి. -7, ఎస్సీ -3, ఎస్టీ - 2). వారికి సర్కిల్ యూనియన్ శుభాకాంక్షలు తెలియజేస్తుంది. ఈ పరీక్ష 2022 ఖాళీలకు సంబంధించినవి. ఇక జె.ఇ./టి.టి. ల ఫలితాలు రావలసి ఉన్నవి. తొందరలో విడుదల చేస్తామని కార్పోరేట్ ఆఫీస్ తెలియజేసింది. అవి వచ్చిన తరువాత తిరిగి పరీక్షలు నిర్వహించడానికి కేంద్ర యూనియన్ చర్యలు తీసుకోగలరు.

భవదీయుడు

ఎ. రాజమౌళి

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్.